క్లుప్తంగా

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

అయిజ: స్వచ్ఛ సర్వేక్షణ్‌పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని బిల్‌కలెక్టర్లు, మహిళా సంఘాల ఆర్‌పీలతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు.. కమిషనర్ స్వచ్ఛ సర్వేక్షణ్ సంబంధించి ఫీడ్‌బ్యాక్ అడిగారు. ఒక్కొక్కరికి 500 చొప్పున టార్గెట్ ఇస్తే ఇప్పటివరకు ఇచ్చిన టార్గెట్‌ను ఏఒక్కరూ పూర్తిచేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీడ్ బ్యాక్‌పై అలసత్వం వహిస్తే సహించేదిలేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ గోపాల్, మేనేజర్ రాజేశ్ పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలి

గద్వాల అర్బన్: సెకండ్ ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని రెండు రోజులుగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని, రూ.10లక్షలు హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ నుంచి ర్యాలీగా బయలుదేరి వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంల సంఘం నాయకులు పద్మ, విద్యావతి, సరస్వతి, అరుణ, కవిత, మాధవి, మద్దమ్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

అయిజ: ఆర్‌బీఎస్‌కే కార్యక్రమంలో భాగంగా మండలంలోని యాపదిన్నెలో ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు డాక్టర్ ఇందిర, డాక్టర్ తరుణ్‌లు విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని పలుసలహాలు, సూచనలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివ శంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పక్కీరన్న, లింగారెడ్డి, సురేష్‌బాబు, ప్రభాకర్ మెడికల్ అసిస్టెంట్ పద్మ, ఫార్మసిస్ట్ మత్రన్, ఆశకార్యర్త సంతోషమ్మ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు..

మానవపాడు: మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో డాక్టర్ రిజ్వానా తాన్విర్ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలకు 37మందిని వైద్య పరీక్షలు చేశారు. రక్తనమూనలను సేకరించి గద్వాల ల్యాబ్‌కు పంపామన్నారు. మహిళలకు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యానారాయణ, చంద్రన్న, సంధ్యారాణి, ప్రసన్నకుమారి, పుష్పలత, జయమ్మ, శారద, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

గద్వాల అర్బన్: ప్రతి బాలిక వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని కొండపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులకు ప్యాడ్లు, నోట్‌బుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి బాలిక చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వరలక్ష్మీ, సర్పంచ్ మహేశ్వరమ్మ, హెచ్‌ఎం నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్సీ కమిటీని నియమించాలి

శాంతినగర్ : రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పీఆర్సీ కమిటీని నియమించాలని వడ్డేపల్లి మండల యూటీఎఫ్ శాఖ ఉపాధ్యాయులు డిమాండ్‌చేశారు. మంగళవారం మండలంలోని యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలన్నారు. సమావేశంలో మండల యూటీఎఫ్ శాఖ అధ్యక్షుడు యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకొండి

అయిజ: రైతులు రైతుబీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్ కోరారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో రైతు బీమా దరఖాస్తులను ఏఈఓలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఏఓ మాట్లాడారు. రైతు బీమా నమోదు ఈ నెల 10న ప్రారంభమైందని వచ్చేనెల 5 వరకు కొత్తగాపాస్ పుస్తకాలు వచ్చిన రైతులు స్వయంగా రైతువేదిక వద్దకు వచ్చి రైతుబీమాను చేయించుకోవాలని కోరారు.

నిబంధనల మేరకు విక్రయాలు

అలంపూర్ : ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులకు విత్తనాలు, ఎరువులు విక్రయించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి అనిత అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని విత్తన, ఎరువుల దుకాణాలను ఆమె పరిశీలించారు. స్టాక్ పాయింట్లను తనిఖీచేసి, నాణ్యత ప్రమాణాల పరిశీలనకు ఎరువులు, విత్తనాల నమూనాలను సేకరించినట్లు తెలిపారు.

ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

- ఆర్డీఓ రాములు


బీఎల్‌ఓలకు సూచనలిస్తున్న ఆర్డీఓ రాములు

శాంతినగర్ : 18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటుహక్కుకోసం దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీఓ రాములు అన్నారు. మంగళవారం వడ్డేపల్లి ఐకేపీలో అయా గ్రామాల బీఎల్‌ఓల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్యఅతిగా హాజరై బీఎల్‌ఓలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలంలో ఓటు హక్కుకోసం అర్హులైన వారు 2500 మంది ఉన్నారని, ఇంటింటికీ తిరిగి వందశాతం నమోదుచేయాలని బీఎల్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్ర, తహసీల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓ తిరుపతన్న, పంచాయితీ కార్యదర్శులు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఓటు హక్కుపై ప్రత్యేక సమావేశాన్ని తహసీల్దార్ వీరభద్రప్ప నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు నమోదు ప్రక్రియలో భాగంగా ఓటర్లను గుర్తించి ఒక వ్యక్తికి రెండు ఓటర్లు ఉండి ఒకే చోట రెండు కాలనీలో ఉన్నవారిని గుర్తించి తొలగించాలని, వీఐపీలకు ఓటరు నమోదు ఉంటే గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయ రెడ్డి, ఎంపీఓ పద్మావతి, డీటీ జయంతి, ఆర్ఐ సుచిత్ర, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

అయిజ: నూతనంగా చేపట్టిన ఓటరు నమోదు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని తహసీల్దార్ లక్ష్మి కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని బీఎల్‌ఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఇదివరకే ఓటరు జాబితాలో పేర్లు నమోదైన వారు ఓటరు జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకోవచ్చని, కొత్తగా పెళ్లియి వచ్చినవారు పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకట్రావ్, ఎంపీడీఓ సాయి ప్రకాష్, ఎంపీఓ నరసింహారెడ్డి, మున్సిపల్ మేనేజర్ రాజేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

అలంపూర్ రూరల్ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంపీఓ చంద్రకళ అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు జాబిత నమోదుపై సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి పేర్లను పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు, బీఎల్‌ఓలకు సూచించారు. అలాగే 15లోపు జాబిత సిద్ధం చేసి పంపించాలన్నారు. ఈ కార్యక్రంలో మున్సిపల్ కమిషనర్ నిత్యనంద్, ఆర్ఐలు శ్రీవాణి, మద్దిలేటి జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతాం


కరపత్రాలను విడుదల చేస్తున్న యూత్ కాంగ్రెస్

గద్వాల అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతామని ఐవైసీ నేషనల్ సెక్రటరీ రమేష్ బాబు, నేషనల్ కో -ఆర్డినేటర్ ఫరూక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ఐవైసీ రాష్ట్ర సెక్రటరీ చంద్రకాంత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమడుతున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ బలోపేతంకోసం కర్ణాటక రాష్ట్రం తరహాలో ఇక్కడ కూడా యూత్ జోడో- బూత్ జోడో కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ద్వారా నెలరోజుల పాటు ప్రతి బూత్‌కు వెళ్తామన్నారు. అనంతరం యూత్ జోడో -బూత్ జోడోకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అక్బర్ అలీ, మనోహర్, గంజిపేట మహిబూబ్, శేఖర్‌గౌడ్, వీరేష్, రవి, రాఘవేంద్ర, తిమప్ప, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

తక్కశీల రోడ్డు పరిశీలన

ఉండవెల్లి: మండలంలోని ఎన్‌హెచ్-44 నుంచి ఇటిక్యాల పాడు వయా తక్కశీల గ్రామానికి ప్రయాణించేందుకు రూ.1.50 లక్షల నిధులతో నిర్మించిన బీటీ రోడ్డు దెబ్బతినడంతో సాక్షిల్లో అధ్వానంగా బీటీ రోడ్డు౯ అనే వార్త గత నెల 28న రావడంతో వార్తకు స్పందించిన పంచాయతీ రాజ్ ఎస్‌ఈ శివకుమార్ రోడ్డును మంగళవారం పరిశీలించారు. రోడ్డును పరిశీలించి బీటీ దెబ్బతిన్న వద్ద మరమ్మతులు చేయాలని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని మనఊరు- మనబడిలో భాగంగా పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా త్వరగా పనులను పూర్తి చేయాలని కాంట్రక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేఖ, ఈఈ ఆంజనేయులు, డిప్యూటీ ఈఈ సలీం, ఏఈ నరేందర్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం


క్యాతూర్‌లో ర్యాలీ చేస్తున్న వైద్యసిబ్బంది


ఇటిక్యాలలో ర్యాలీ చేపడుతున్న వైద్య సిబ్బంది

అలంపూర్ రూరల్ : మండల పరిధిలోని క్యాతూర్ పీహెచ్‌సీ లో ఘనంగా ప్రపంచ జనాభ దినోత్సవాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారిణి ప్రసూణరాణి, మండల ఆరోగ్యవిస్తరణాధికారి లక్ష్మీకాంత్ విద్యార్థులతో గ్రామంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఇద్దరు పిల్లలు వద్దు ఒక్కరు ముద్దు, కుటుంబ నియంత్రణ పాటించండి దేశాభివృద్ధికి తోడ్పడండి అంటు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండల కేంద్రంలో మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జెడ్పీ పాఠశాల విద్యార్థులు, వైద్యసిబ్బంది గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అయిజ: పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం పీహెచ్‌సీ సిబ్బంది సాధికారతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ కౌన్సిలర్ రామాంజనేయులు మాట్లాడారు. ప్రపంచ జనాభాను అరికడుదామని విద్యార్థులతో నినాదాలు చేయించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ నిర్మలదేవి, ఏఎన్‌ఎం త్రివేణి, కేజీబీవీ ఎస్‌ఓ చెన్న బసమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవపాడు: మండలకేంద్రంలోని ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని డాక్టర్ రిజ్వానా తాన్విర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మహిళలకు 37మందిని పరీక్షించారు. రక్త నమూనలను సేకరించి గద్వాల ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. మహిళలకు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యానారాయణ, చంద్రన్న, సంధ్యారాణి, ప్రసన్నకుమారి, పుష్పలత, జయమ్మ, శారద పాల్గొన్నారు.

గట్టు : ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని సీహెచ్‌ఓ ఊసేని తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని మంగళవారం పీహెచ్‌సీ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజోళి : మండల పరిధిలోని మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పీహెచ్‌సీ నుంచి కొత్త కాలనీ వరకు ఊరేగింపు కొనసాగించారు. హెచ్ఈఓ రామకృష్ణ, హెలెన్, రంజిత్ కుమార్, స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు

మానవపాడు: ప్రభుత్వ అనుమాతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ కె. రాము హెచ్చరించారు. మంగళవారం మండలంలోని కొర్విపాడులో ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొర్విపాడులోని తుంగభద్ర నది నుంచి చంద్రశేఖర్‌నగర్ వైపు అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను, కొర్విపాడు స్టేజీసమీపంలో పట్టుకున్నామన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ రాఘవేంద్ర, యాజమాని కంగాల్‌పై కేసులు నమోదు చేశామన్నారు.

గీత కార్మికులను ముంచిన ప్రభుత్వం

అలంపూర్ : రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులను నట్టిట ముంచిందని బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు ప్రభుదాసు ఆరోపించారు. అలంపూర్ చౌరస్తాలోని బీఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. గౌడ సమ్మెళన చేసే అర్హత ప్రభుత్వానికి లేదన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సొంత సామాజిక వర్గానికి న్యాయం చేయలేదని, గీత కార్మికులను విస్మరించి గ్రామాల్లో బెల్టు దుకాణాలు ప్రోత్సహించి మోసం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో చిన్న, నరేష్, సురేష్, రవి ఉన్నారు.

ధరణితో రైతుల మధ్య కొట్లాట


సమావేశంలో మాట్లాడుతున్న షేక్షావలి

గద్వాల అర్బన్: గతంలో సెల్ డీడ్ ద్వారా కొనుగోలు చేసిన భూమికి ధరణితో పాత రికార్డు ప్రకారం అమ్మినవారికే పాస్ ఇచ్చి రైతుల మధ్య కొట్లాటలు పెడుతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ అని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో డీసీసీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పొలాలకు నూతనంగా ఓఆర్‌సీ విధానం తీసుకొచ్చి రైతులకు ఇబ్బందులకు గురిచేసోందని, ఓఆర్‌సీ కోసం దరఖాస్తు చేసుకోని నెలల తరబడి ఆర్డీఓ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.2లక్షల రైతులకు రుణమాఫీ, సబ్సిడీ రుణాలు, ఉచిత ఎరువులు, పంట నష్టపరిహారం ఇచ్చిందన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, వీరుబాబు, ఇసాక్, జమాల్ ఉన్నారు.

మెరిట్ ప్రకారం నియమాకాలు చేపట్టాలి

గద్వాల అర్బన్: పోలీసు నియమకాల్లో జీవో నెం. 46ను రద్దు చేసి, రాష్ట్ర వ్యాప్తంగా ఒకే మెరిట్ ప్రకా రం నియమకాలు చేపట్టాలని నడిగడ్డ హక్కుల పోరాటసమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎస్సై, పోలీస్ ఉద్యోగాల్లో జీవో నెం.46తో అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని, గతంలో మాదిరిగానే నియమాకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె


అలంపూర్‌లో మోకాళ్లపై కూర్చోని నిరసన చేస్తున్న పంచాయతీ కార్మికులు

అలంపూర్ : గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నర్సింహ అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారంతో 6 రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు మోకాళ్లపై నిల్చొని నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీస వేతనం రూ. 19 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 తీసుకొచ్చి మల్టి పర్పస్ విధానాన్ని అమలు చేసి 3నుంచి 4 పనులు అప్పజెప్పి కార్మికుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సీహెచ్ మద్దిలేటి, లాలన్న, శివానంద్, మహేందర్, శాలు, శేఖర్, సూరి, అఖీల్, మద్దిలేటి, రాజేంద్ర తదితరులు ఉన్నారు.

మల్దకల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని చేపడుతున్న సమ్మె మంగళవారం నాటికి 6 రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీ కార్మికులు సత్యన్న, కిష్టన్నలు మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ప్రమాదబీమా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి హరీష్ అన్నారు. వడ్డేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీబావం తెలిపి మాట్లాడారు.. కార్యక్రమంలో ఏఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ నాయకులు శ్రీనివాసులు, మధు, కళ్యాణ్, రవి, కృష్ణుడు, ప్రకాశం, రాముడు, సోమన్న పాల్గొన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో ఆరవ రోజుకు చేరుకుంది. పల్లెల అభివృద్ధి, పరిశుభ్రత కోసం నిరంతరం పాటుపడుతున్న జీపీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు ఉన్నారు.

గట్టు : కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం నెరవేర్చాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్మికులు చేపడుతున్న సమ్మెను కాంగ్రెస్ నాయకులు బల్గెర నారాయణరెడ్డి, కృష్ణ, గౌస్, మహాబూబ్‌పాష, దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు.

పనులకు కాదు.. బడికి రావాలి


ఉండవెల్లిలోని విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని జెడ్పీ సీఈఓ ముషాయిదా భేగం పరిశీలించారు. మంగళవారం ప్రాథమిక పాఠశాలలో 1 - 5 వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ గుడ్డు తినాలని, పనులకు వెళ్లకుండా బాగా చదువుకోవాలని, ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు ఉండేలా చూసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అంగన్వాడీలోని చిన్నారుల రికార్డులను పరిశీలించారు. శ్యాం మ్యాం పిల్లలకు సరైన భోజనాన్ని పెట్టాలని టీచర్లుకు సూచించారు. అనంతరం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని, పనులకు వెళ్లకుండా బడులకు వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. బాగా చదివి ఉన్నత శిఖరాలకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ ఆశ్మా, ఎంఈఓ శివప్రసాద్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు


కొండేరులో పత్తి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ

ఎర్రవల్లిచౌరస్తా: పత్తి పంటను సాగుచేసిన రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏడీఏ సక్రియ నాయక్ అన్నారు. పత్తి పంటను సాగుచేస్తున్న రైతుల ఫిర్యాదుమేరకు మంగళవారం ఇటిక్యాల మండల పరిధిలోని కొండేరు, తిమ్మాపురం క్లస్టర్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొండేరు, జింకలపల్లి, ఎర్రవల్లి, తిమ్మాపురం, కొండపేట, యాక్తాపురం గ్రామాల్లో రైతులు సాగుచేసిన పత్తి పంటలను స్థానిక ఏఈఓ లతో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం పత్తి పంటలో ఎర్ర తెగులు లోపం అధికంగా ఉందని, దీనివల్ల పత్తి మొక్క కాండం, ఆకులు అధిక మొత్తంలో ఎరుపు రంగులోకి మారుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మౌనిక, ప్రవళిక, రైతులు, తదితరులు ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఉమాదేవి

రాజోళి : ప్లాస్టిక్ కవర్లు వాడకుండా బట్ట సంచులు వాడి పర్యావరణాన్ని కాపాడాలని డీఆర్‌డీఓ ఉమాదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ భవనంలో బాలలపరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.. 18ఏళ్ల నిండకుండా బాలికలకు వివాహాలు చేయొద్దని, బాలికలను తప్పకుండా పాఠశాలలకు పంపాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను ఎత్తుకు తగ్గ బరువు లేని వారికి అదనపు పౌష్టికాహారం ఇవ్వాలని వివరించారు. ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఓ, ఏపీఎం, సర్పంచ్ పాల్గొన్నారు.

నిధులు సద్వినియోగం చేసుకోండి


కుర్వ సంఘం నాయకులకు ప్రొసిడింగ్ అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

అయిజ: కుర్వ సంఘం కమ్యూనిటి హాల్ నిర్మాణానికి మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మంగళవారం పట్టణంలోని బీరప్పస్వామి ఆలయ సమీపంలో కుర్వ సంఘం నాయకులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కుర్వ సంఘం కమ్యూనిటి హాల్ నిర్మాణానికి సంబంధించి రూ. 25 లక్షల ప్రొసీడింగ్‌ను నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో కుర్వసంఘం నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతితో గ్రామాలు అభివృద్ధి..

శాంతినగర్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మంగళవారం వడ్డేపల్లి మండల పరిధిలోని కొంకలలో రూ.15 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతు బంధు, రైతు భీమాతో రైతులు దీమాగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వడ్డేపల్లి మండల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రథయాత్రను విజయవంతం చేయండి

- సీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణు


ఇటిక్యాలలో రథయాత్ర పోస్టర్లు విడుదల చేస్తున్న అధికారులు

ఎర్రవల్లిచౌరస్తా: ఈ నెల 16న జిల్లా కేంద్రంలో చేపట్టే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని సీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణు అన్నారు. మంగళవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని తహసీల్దార్ సుబ్రమణ్యం, ఎంపీడీఓ రాఘవ చేతుల మీదుగా రథయాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా ధర్మవరంలో ఎంఈఓ రాజు, కొండేరులో హెచ్ం సువార్తమ్మ చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎం రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణకోసం సీపీఎస్ యూనియన్ ఎంతగానో కృషిచేస్తుందన్నారు. జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో చేపట్టే యాత్రకు ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాలు, సుభాన్, అమీర్ పాషా, మస్తాన్‌వలి, ఉదయ్‌కిరణ్, జయ్యమ్మ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల

మల్దకల్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలంటూ సీపీఎస్ యూనియన్ జిల్లా నాయకులు ఆంజనేయులు, సూర్యప్రకాష్‌రెడ్డిలు డిమాండు చేశారు. మంగళవారం మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీపీఎస్ రద్దు రథయాత్ర వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠ్య ప్రణాళికలపై చర్చ

కేటీదొడ్డి: మండలంలోని నందిన్నె జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం హెచ్‌ఎం మహేష్ అధ్యక్షతన కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఈసీ విద్యా విధానంలో బోధన, ఎఫ్‌ఎల్‌ఎం పీరియడ్స్ ప్లాన్స్ పాఠ్యాంశాల ప్రణాళికపై చర్చించారు. అలాగే గ్రూప్స్‌గా విభజించి బోధించడం విద్యార్థులకు స్థాయి అనుగుణంగా పనికల్పించడం వచ్చేనెలలో తరగతి గదిలో బోధించాల్సిన ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, సీఆర్‌పీ శివరాజ్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

అలంపూర్ రూరల్ : మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ ప్రసూణరాణి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని క్యాతూర్ పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళ దినోత్సవంలో భాగంగా మహిళలకు వైద్యపరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత, పోషక విలువైన ఆహారం తీసుకోవాలని సూచించారు. నలుగురు మహిళలను ఆస్పత్రికి రెఫర్ చేసినట్లు చెప్పారు. 21మంది మహిళలకు రక్తం సేకరించి గద్వాల టీ హబ్‌కు పంపించినట్లు తెలిపారు.

సమ్మేళనాలు నిర్వహించే అర్హత లేదు

అయిజ: తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులకు ఏమి చేశారని బీఆర్‌ఎస్ నాయకులు గౌడ సమ్మేళనాలు నిర్వహిస్తారని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశవరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. గీతా కార్మికులను నట్టేట ముంచిన ప్రభుత్వానికి సమ్మేళనాలు నిర్వహించే అర్హత లేదన్నారు. మధుగౌడ్, మండల అధ్యక్షుడు వీరన్న, స్వామిదాస్, కేశవ పాల్గొన్నారు.